# ఇటుక బట్టీల పిల్లలకోసం వర్క్‌సైట్ స్కూల్



శిక్షణలో పాల్గొన్న కార్మికుల పిల్లలు

**చౌటుప్పల్ రూరల్ :** మండలపరిధిలోని పెద్దకొండూర్‌లోని ఇటుక బట్టీల కార్మికుల పిల్లల కోసం బీఏఎస్ఎస్(భారత అభ్యుదయ సేవా సమితి) ముందుకొచ్చింది. ఆ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 14నుంచి 18 సంవత్సరాల పిల్లల కోసం వర్క్‌సైట్ స్కూల్‌ను ప్రారంభించారు. అందులో భాగంగా పిల్లలకు కొవ్వొత్తులు, వాజ్‌లెస్, అల్లికలు, గాజుల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సత్యహావీల, ఇటుక బట్టీల యాజమానులు, కార్మికుల పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ యాదాద్రి
Sat, 11 January 2020
https://epaper.ntnews.com/c/47981622